


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి - 04 సంచిక - 313 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం 22 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-

# శ్రీవారి లడ్డూలో కల్తీతో మహాపచారం

- ప్రాయశ్చిత్త దీక్షకు పవన్ నిర్ణయం
- నేటి నుంచి 11 రోజులపాటు దీక్ష
- తరవాత శ్రీవారిని దర్శించుకుంటానని వెల్లడి

**అక్షర విజేత, అమరావతి,**
తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. కలియుగ ప్రత్యక్ష దైవం బాలాజీకి జరిగిన ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్ని నమ్మే ప్రతి ఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవలసిందేనన్నారు. అమృతతుల్యంగా.. పరమ పవిత్రంగా భావించే తిరుమల లడ్డూ ప్రసాదం గత పాలకులు వికృత పోకడల ఫలితంగా అపవిత్రమైంది. జంతు అవశేషాలతో మలినమైంది. విశృంఖల మనస్కులే ఇలాంటి పాపానికి ఒడిగట్టగలరు. లడ్డూ ప్రసాదంలో జంతు అవశేషాలు ఉన్నాయని తెలిసిన క్షణం నా మనసు కలత చెందింది. అపరాధ భావానికి గురైంది. ప్రజా క్షేమాన్ని కాంక్షించి పోరాటంలో ఉన్న నా దృష్టికి ఈ అంశం రాకపోవడం బాధించింది. కలియుగ ప్రత్యక్ష దైవమైన బాలాజీకి జరిగిన ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్ని నమ్మే ప్రతి ఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవలసిందే. అందులో భాగంగా నేను 'ప్రాయశ్చిత్త' దీక్ష చేయాలని సంకల్పించానని వెల్లడించారు. ఆదివారం గుంటూరు జిల్లా నంబూరులోని శ్రీదశావతార వేంకటేశ్వర స్వామి ఆలయంలో దీక్ష చేపడతా. 11 రోజులపాటు దీక్ష కొనసాగించిన అనంతరం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంటా. 'దేవదేవా... నీ పట్ల గత పాలకులు చేసిన పాపాలను ప్రక్షాళన చేసే శక్తిని ఇవ్వమని


2లో





## - జగన్‌కు సవాల్ విసిరిన హోంమంత్రి అనిత

**అక్షర విజేత, అమరావతి,**
అన్ని వ్యవస్థల్లాగే తిరుమల లడ్డూను కూడా జగన్ కల్తీ చేశారని ఏపీ హోం మంత్రి అనిత మండిపడ్డారు. దైవంతో పెట్టుకున్నందుకే వైకాపాకి 11 సీట్లు వచ్చాయని ఎద్దేవా చేశారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. చేసిన అపరాధానికి పశ్చాత్తాప పడకుండా బుకాయిస్తారా?అని దుయ్యబట్టారు. ఇలాగే ప్రవర్తిస్తే జగన్ పులివెందులలోనూ ఓడిపోతారని, దమ్ముంటే వంద రోజుల పాలనపై లేదా తిరుమల లడ్డూ నెయ్యి కల్తీపైన చర్చకు రావాలని జగన్‌కు సవాల్ విసిరారు. నెయ్యి కల్తీపై చంద్రబాబుతో శ్రీవేంకటేశ్వర స్వామే మాట్లాడించారు. తిరుమల శ్రీవారిని రాజకీయాల్లోకి లాగడం దుర్మార్గం. మంత్రిగా రోజా తిరుమల వీఐపీ దర్శన టికెట్లు అమ్ముకోలేదా? తిరుమలలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం అని అనిత స్పష్టం చేశారు.

# కల్తీ నెయ్యితో తిరుమల అపవిత్రం

- ఆలయ సంప్రోక్షణకు టిటిడి నిర్ణయం
- 23 నుంచి 25 వరకు శాంతియాగం నిర్వహణ
- వేదపండితులు, రుత్వికులతో శ్రీవారికి ప్రత్యేక పూజలు


2

# గత ప్రభుత్వమంతా కల్తీయే

- నీళ్లు, పాలు, నెయ్యి, మద్యం ఇలా ప్రతిదీ కల్తీయే
- వైకాపా పాలనపై మండిపడ్డ మంత్రి గొట్టిపాటి


2

తిరుమల లడ్డూ వివాదంపై

# విచారణ జరగాలి

- ప్రధానికి, సుప్రీం చీఫ్ జస్టిస్‌కు లేఖ రాస్తాం
- సిఎం చంద్రబాబు ఆరోపణలపై నిగ్గు తేల్చాలి
- పెదవి విప్పిన వైకాపా ప్రధాన కార్యదర్శి సజ్జల


2

టిటిడి నిర్ణయాలపై

# విజిలెన్స్ విచారణ

- హైకోర్టులో సవాల్ చేసిన వైవి సుబ్బారెడ్డి



2

కిలో రూ. 320కి

# కొనుగోలుతోనే కక్కుర్తి




- నెయ్యి కల్తీ వ్యవహారంపై సిబిఐ విచారణ
- గవర్నర్ నజీర్‌ను కలిసి కోరిన షర్మిల

**అక్షర విజేత, విజయవాడ**
తిరుమల శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించిన వ్యవహారంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రాష్ట్ర గవర్నర్ అబ్దుల్

2లో

## శ్రీవారి లడ్డూలో

# కల్తీతో మహాపచారం

వేడుకుంటానని అన్నారు. భగవంతుడిపై విశ్వాసం, పాప భీతి లేనివారే ఇలాంటి అకృత్యాలకు ఒడిగడతారు. నా బాధేమిటంటే– తిరుమల తిరుపతి దేవస్థానం వ్యవస్థలో భాగమైన బోర్డు సభ్యులు, ఉద్యోగులు సైతం అక్కడి తప్పిదాలను కనిపెట్టలేకపోవడం. కనిపెట్టినా నోరు మెదపకపోవడం. నాటి రాక్షస పాలకులకు భయపడి మిన్నకుండిపోయారా అనిపిస్తోంది. వైకుంఠ ధామంగా భావించే తిరుమల పవిత్రతకు, వేదాచారాలకు, ధార్మిక విధులకు కళంకం తెచ్చే విధంగా పెడపోకడలకు పాల్పడిన గత పాలకుల తీరు హిందూ ధర్మాన్ని పాటించే ప్రతి ఒక్కరినీ బాధించింది. ఇక లడ్డూ ప్రసాదం తయారీలో జంతు అవశేషాలు ఉన్న నెయ్యిని వినియోగించారనే విషయం తీవ్ర క్షోభకు గురి చేసింది. ధర్మాన్ని పునరుద్ధరించుకొనే దిశగా అడుగులు వేసే తరుణం ఆసన్నమైంది. ధర్మో రక్షతి రక్షితః అని పవన్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

## తిరుమల లడ్డూ వివాదంపై

# విచారణ జరగాలి

**అక్షర విజేత, అమరావతి,**

శ్రీవారి లడ్డూలో జంతువుల కొవ్వు కలిపారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరగాలని కోరుకుంటున్నట్లు తిరుమల లడ్డూ వివాదంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కు లేఖ రాస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఆరోపణలు చేసింది ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. లడ్డూలో కల్తీ నెయ్యి వాడటం కాదు జంతువుల కొవ్వు వాడుతున్నారని ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. ఇక, జంతువుల కొవ్వు కలిపారాన్న బాబు ఆరోపణలపై సమగ్ర విచారణ జరగాలి అని డిమాండ్ చేశారు. టీటీడీ చేసిన టెస్టులో జంతు కొవ్వు ఆనవాలు లేవు అని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆవులు తినే ఆహారం బట్టి పాలల్లో లక్షణాలు ఉంటాయి.. ఆవులు ఎక్కడైనా మాంసం తింటాయా అని ప్రశ్నించారు. నెయ్యి తయారీ కంటే ముందే పాలు టెస్ట్ చేసి పంపుతారు.. టెస్ట్ చేయకుండా అనుమతి ఇవ్వరు.. టెస్ట్ లో తేడా వస్తే వెనక్కి పంపుతారు అని చెప్పుకొచ్చారు. చంద్రబాబు డైరీ యజమాని.. ఆయన అమ్మే దాంట్లో కూడా ఇతర జంతు కొవ్వు ఉంటుందా..? అని పేర్కొన్నారు. ల్యాబ్ రిపోర్ట్ నెగిటివ్ అని వచ్చింది.. కానీ చంద్రబాబు మాత్రం ఇతర జంతు కొవ్వు ఉందంటున్నారు.. దీనిపై సమగ్ర విచారణ జరపాలి.. తిరుమలకు ఉన్న నమ్మకాన్ని పెంచాలి.. ఇలా పొగొట్ట వద్దని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు.

# గత ప్రభుత్వమంతా కల్తీయే

**అక్షర విజేత, అమరావతి,**

గత ప్రభుత్వం చేసిన పాపాలు నేటికీ ప్రజలను పట్టి పీడిస్తున్నాయని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ధ్వజమెత్తారు. నీళ్లు, పాలు, నెయ్యి, మద్యం ఇలా ఏదీ కల్తీకి కాదు అనర్హం అన్నట్టుగా వైకాపా పాలన సాగిందని విమర్శించారు. గత ప్రభుత్వమంతా కల్తీయేనని ఆరోపించారు. దోచుకున్న అంశం డైవర్ట్ చేయడానికే డైవర్షన్ పాలిటిక్స్ అంటూ ప్రచారం మొదలు పెట్టారని రవికుమార్ దుయ్యబట్టారు. రివర్స్ టెండరింగ్ అంటూ పోలవరాన్ని దెబ్బతీశారని, పీపీఏలను రద్దు చేసి రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేశారని ఆక్షేపించారు. చివరికి దేవుడి ప్రసాదానికి వాడే నెయ్యిని రివర్స్ టెండరింగ్ అంటూ కల్తీ చేయించారని మండిపడ్డారు. నిన్న మీడియా సమావేశంలో 70 నిమిషాలకు పైగా మాట్లాడిన జగన్.. ఎన్‌డీడీబీ నివేదికపై ఎందుకు సమాధానం చెప్పలేకపోయారని నిలదీశారు. తప్పులు కప్పిపుచ్చుకునేందుకే ఎదురుదాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన తప్పుల నుంచి మాటల ఎదురుదాడితో ఏ ఒక్కరూ తప్పించుకోలేరని హెచ్చరించారు.

# ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలి

### - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నాగమణి

**అక్షర విజేత / బుట్టాయిగూడెం.**

బుట్టాయిగూడెం సి ఐ టి యు ఆఫీసు నందు మంగతాయారు అధ్యక్షతన ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశము జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సి ఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి మొడియం నాగమణి పాల్గొన్నారు .ఆమె మాట్లాడుతూ ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని 2024 ఫిబ్రవరి 9వ తారీఖున ప్రభుత్వం ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ప్రతినిధి వర్గంతో జరిగిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జీవోను మరియు సర్క్యులర్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు సంబంధం లేని ఎన్ ఐ ఈ పి మరియు ఇతర ఆన్ లైన్ వర్కులు చేయిస్తున్నారని , ఉదయం నుండి సాయంత్రం వరకు ఆశా వర్కర్లను సబ్ సెంటర్ల వద్ద కూర్చోవాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా హాయ్ రిస్క్ ఏఎంసీ డెలివరీలు , పి ఎన్ సి రిఫర్ కేసులను ఆశ వర్కర్లతో చేయిస్తూ , పై అధికారులు ఎవరు రావడం లేదని ఆమె మండిపడ్డారు. గర్భవతుల్ని ఆసుపత్రికి తీసుకు వెళ్లడంలో ఆశా వర్కర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ధ్వజమెత్తారు .ఆశా వర్కర్లకు ఒక గంట అనుమతి మరియు ఒకరోజు సెలవు కావాలన్నా అధికారుల దయాదాక్షిన్యాలపై ఆధారపడవలసి వస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మండలం లోని కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ గా పనిచేస్తున్న వారిని ఆశా వర్కర్లుగా తీసుకోవాలని , ఆశా వర్కర్లకు సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి పోసమ్మ , సభ్యులు జి.భవాని , ఎం.బేబీ , గంగాదేవి , మరియు పోసి రత్నం పాల్గొన్నారు.



# కిలో రూ. 320కి కొనుగోలుతోనే కక్కుర్తి

నెయ్యి కల్తీ వ్యవహారంపై సిబిఐ విచారణనజీర్‌ను కలిశారు. లడ్డూ వివాదంపై సీబీఐతో విచారణ చేయించాలని కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. గవర్నర్‌తో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె.. తిరుమల లడ్డూ వివాదాన్ని రాజకీయంగా వాడుకోవడం కరెక్ట్ కాదన్నారు. కొనుగోలు చేసిన నెయ్యి ధర నైవేద్యానికి రూ. 1,600, లడ్డూ తయారీకి మాత్రం రూ. 320 మాత్రమే ఖర్చు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. రూ. 320 నెయ్యికి టెండర్ ఎలా ఖరారు చేశారని షర్మిల ప్రశ్నించారు. వారు సరఫరా చేస్తున్నది నూనె, నెయ్యి, క్రూడ్ ఆయిలా అనే ఇంగితం కూడా లేకుండా సరఫరాకు ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. అసలు తప్పంతా ఇక్కడే జరిగిందని అర్థమవుతోందన్నారు. నివేదికల్లో వచ్చిన రిపోర్టుల ఆధారంగా తప్పు జరిగిందనేది స్పష్టమవుతోందన్నారు వైఎస్ షర్మిల. జగన్ ప్రభుత్వంలో ఉన్న సరఫరాదారులు ఇచ్చిన శాంపిల్స్‌లో తప్పు జరిగినట్లు తేలిందన్నారు. జులై 23న ఈ విషయం వెలుగులోకి వస్తే.. చంద్రబాబు నాయుడు రెండు నెలల పాటు ప్రజలకు ఎందుకు చెప్పలేదని షర్మిల ప్రశ్నించారు. ఇది భక్తికి సంబంధించిన విషయం అని.. ఒజకీయాలకు అతీతంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఏ విచారణ జరిగినా అందులో రాజకీయ కోణం ఉంటుందని.. అందుకే గవర్నర్‌ను కలిసి సీబీఐ విచారణ చేయించాలని కోరామన్నారు షర్మిల. రూ. 3 లక్షల కోట్ల ఆస్తులు ఉన్న టీటీడీ.. నెయ్యి విషయంలో ఎందుకు కక్కుర్తి పడిందో జగన్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. చంద్రబాబు కూడా జులై 23వ తేదీన రిపోర్ట్ వస్తే..

అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎందుకు బయట పెట్టలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈ వ్యవహారంపై విచారణ ఎందుకు చేయించలేదో కూడా ప్రజలకు సీఎం చంద్రబాబు వివరణ ఇవ్వాలని షర్మిల డిమాండ్ చేశారు. తమ విజ్ఞప్తిపై గవర్నర్ సానుకూలంగా స్పందించారని.. రిపోర్ట్ తెప్పించుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. తన పరిధిలో తనకు వీలైనంత వరకు విచారణ చేయిస్తానని గవర్నర్ చెప్పారన్నారు. గత ప్రభుత్వంలో ఏ టెండర్లు ఎలా వచ్చాయో అప్పటి పాలకులకు తెలియదా? అని ప్రశ్నించారు. నెయ్యి ఒక్కటే.. వేర్వేరు అవసరాలకు.. వేర్వేరు ధరలు ఎందుకు కొనుగోలు చేశారో జగన్ సమాధానం చెప్పాలన్నారు. దీనిపై ఇప్పుడు వైసీపీ నేతలు విచారణ కోరడం హాస్యాస్పందంగా ఉందన్నారు. తిరుమలను అపవిత్రం చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# కల్తీ నెయ్యితో తిరుమల అపవిత్రం

**తిరుపతి అక్షర విజేత,**

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరుడి మహా ప్రసాదమైన లడ్డూలో కల్తీ నెయ్యి వాడిన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఆలయాన్ని సంప్రోక్షణ చేయాలని ఇప్పటికే నిర్ణయించిన టీటీడీ ఆ క్రతువులో భాగంగా తొలుత మహా శాంతియాగాన్ని నిర్వహించాలని శనివారం నిర్ణయించింది. మూడు రోజులపాటు ఈ క్రతువు నిర్వహించ నున్నారు. సెప్టెంబర్ 23 నుంచి 25 వరకు శాంతియాగాన్ని జరపనున్నారు. వేదపండితులు, రుత్వికుల నడుమ శ్రీ వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేస్తారు. తిరుమల శ్రీవారి వారి లడ్డూలో వాడకూడని పదార్థాలను వినియోగించిన నేపథ్యంలో లడ్డూలు తయారు చేసే పోటుతో పాటు, నెయ్యి భద్రపరిచిన ప్రదేశాలను సంప్రోక్షణ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ మేరకు పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. టీటీడీ ఈవో, అధికారులతో శుక్రవారం రెండుసార్లు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనికి ముందు.. గత వైసీపీ హయాంలో శ్రీవారి లడ్డూ తయారీలో నాణ్యతా లోపాలు, అపవిత్ర పదార్థాల వాడకంపై సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. లడ్డూ తయారీ విషయంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని టీటీడీ ఈవో శ్యామలరావును సీఎం ఆదేశించారు. తిరుమల పవిత్రత కాపాడే విషయంలో ఆగమ, వైదిక, ధార్మిక పరిషత్‌లతో చర్చలు జరుపుతామని ప్రకటించారు. భక్తుల విశ్వాసాలను, ఆలయ సాంప్రదాయాలను కాపాడతామని



హామీ ఇచ్చారు. తిరుమల సంప్రోక్షణకు సంబంధించిన విధివిధానాలు తెలియజేసేలా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం దృష్టి పెట్టింది

# మాజీ జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు తండ్రి మృతి

### - నివాళులు అర్పించిన ఎమ్మెల్యేలు మద్దిపాటి వెంకటరాజు

### - బొలిశెట్టి శ్రీనివాస్‌పలువురు తెలుగుదేశం నాయకులు



**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం.నల్లజర్ల మండలం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్ల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు తండ్రి ముళ్ళపూడి వెంకటరత్నం శనివారం మృతి చెందారు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు , తదితర తెలుగుదేశం నాయకులు

## టిటిడి నిర్ణయాలపై

# విజిలెన్స్ విచారణ

**అక్షర విజేత, అమరావతి,**

తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్ గా తీసుకున్న నిర్ణయాలు, నిధుల దుర్వినియోగం ఆరోపణలపై ప్రభుత్వం తనపై చేపట్టనున్న విజిలెన్స్, ఎన్ ఫోర్స్మెంట్ విచారణను రద్దు చేయాలని కోరుతూ వైవి. సుబ్బా రెడ్డి హైకోర్టులో వ్యాజ్యం వేశారు. దీనిపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సోమవారం విచారణ జరుప నున్నది.‘ నేను తీసుకున్న నిర్ణయాలపై వివరణ ఇవ్వాలని విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ ఎస్పీ కోరారు. నాపై ఆరోపణలు ఏమిటి?ం అని అడిగితే, అందుకు సం బంధించిన దస్త్రాలు ఇవ్వమని కోరితే స్పందించలేదు. నా వివరణలు లేకుండానే విచారణ పూర్తి చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం వ్యవహారాల్లో విచారణ జరిపే అధికారం రాష్ట్ర విజిలెన్స్ విభానికి లేదు. టిటిడికి స్వయం ప్రతి పత్తి ఉంది. అంతర్గత విచారించేందుకు టిటిడికి స్వంత విజిలెన్స్ విభాగముంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర విచారణ పక్రియను ఆపుతూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలి’ అని ఆయన ఆప్ర హైకోర్టును కోరారు. అంతేకాక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి, టిటిడి ఈవో, విజిలెన్స్, ఎన్ ఫోర్స్మెంట్ డైరెక్టరేట్, ఎస్పీలను తన పిటిషన్ లో ప్రతివాదులుగా చేర్చారు.

# ఘనంగా దేవరపల్లి మెరకవీధి వినాయకుని ఊరేగింపు





**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో మెరక వీధి వరసిద్ధి వినాయక ఉత్సవాలు ముగింపు పురస్కరించుకుని శనివారం నాడు వినాయకుని ఊరేగింపు దేవరపల్లి గ్రామ పురవీధుల్లో అత్యంత వైభవంగా ఉత్సవ కమిటీ నిర్వహించారు. బుట్ట బొమ్మలు, గోగ్ర గేదులు. వేషధారణలతో, బ్యాండ్ మేళాలతో, బాణ సంచాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. వరసిద్ధి వినాయకుని దేవరపల్లి కాపు సంఘం నేత కాపు సంఘం నేత బిజెపి నాయకులు కైరం అప్పారావు నాయుడు వినాయక విగ్రహాన్ని ఒక లక్ష 65000 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని వినాయక ఉత్సవ నిర్వాహ కమిటీ సభ్యులు, మాధవరపు వెంకటరమణ, సూరిశెట్టి బాలు, సూరిశెట్టి నానాజీ, సూరి శెట్టి శివ,.బొర్రా సీతన్న. సూరిశెట్టి రాంబాబు, తోలేటి లక్ష్మణరావు, పడాల సాంబశివరావు, తదితర ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఎఫికోర్ - న్యూ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో వరద బాధితులకు చేయూత. నిత్యావసరాలు పంపిణీ చేసిన మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్





అక్షరవిజేత,ఎన్టీఆర్ జిల్లా, ప్రతినిధి : ఎఫికోర్ – న్యూ ఢిల్లీ వారి స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో వరద బాధితులకు చేయూతనందించారు. ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామంలో సుమారు 500 మంది వరద బాధిత కుటుంబాలకు స్థానిక మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఇటీవల వచ్చిన అకాల వరదల వల్ల మైలవరం నియోజకవర్గంలో ఎంతో మంది నిరాశ్రయులయ్యారన్నారు. వరద బాధితులను ఆదుకుంటున్న స్వచ్ఛంద సేవాసంస్థల ప్రతినిధులకు, దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంతో పవిత్రమైన తిరుమల లడ్డు ప్రసాదం ను అపవిత్రం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అనంతపల్లి హిందువులుడిమాండ్





అక్షర విజేత, దేవరపల్లి
తూర్పుగోదావరి జిల్లా. గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం అనంతపల్లి పరిసర ప్రాంత హిందువులు. ఎంతోప్రతిష్టాత్మకంగా చేపట్టవలసిన తిరుమల లడ్డు ప్రసాదం పై వచ్చిన వార్తలను విన్న హిందూ సోదరులు ఒకసారి గా నిరసన కు దిగారు. మండలంలోని అనంతపల్లి గ్రామం శ్రీ ఆనంద తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద హిందువులు లడ్డు అపవిత్రం చేసిన వారిపై కఠినంగా శిక్ష పడేలా చర్యలు తీసుకొని ప్రపంచ దేశాల్లో తిరుపతి దేవస్థానం కు ఉన్న ప్రతిష్టను కాపాడాలని తప్పు చేసిన వారిని ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని శనివారం ఆలయం ముందు ధర్నా,నిరసన కార్యక్రమం చేపట్టారు .దోషులకు కఠినంగా శిక్ష పడే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని హిందువులు హెచ్చరించారు ఈ కార్యక్రమం లో హిందూ సనాతన ధార్మిక మండలి సభ్యులు గురుమిల్లి శ్రీనివాస్, పిసిని శ్రీనివాస్, పోకల నరసింహారావు, భవాని భక్తులు తదితర హిందువులు పాల్గొన్నారు..

# ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమానికి విశేష స్పందన దేశం నాయకులు.వల్లి రెడ్డి సతీష్ కుమార్

అక్షర విజేత, దేవరపల్లి
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం అనంతపల్లి గ్రామంలో శనివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ప్రతి ఇంటికి వెళ్లి ఈ వంద రోజుల్లో ఎన్డీఏ పరిపాలనపై, సంక్షేమంపై ప్రజలకు వివరించి. కరపత్రాలను పంపిణీ చేశారు. రాబోయే రోజుల్లో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గురుమిల్లి శ్రీనివాస్, గె డ్డాపు సూర్యనారాయణ, పిసిని శ్రీనివాస్, శెట్టిపల్లి శివ నాగరాజు, టి నాగరాజు, ఎన్డీఏ కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అభివృద్ధి,సంక్షేమమే ఎన్డీఏ కూటమి లక్ష్యం ఇది మంచి ప్రభుత్వం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

అక్షర విజేత, దేవరపల్లి
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామంలో శనివారం ఎన్డీఏ కూటమి వందరోజుల పరిపాలనపై గ్రామంలో వందరోజుల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమాలలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అభివృద్ధి సంక్షేమమే ఎన్డీఏ కూటమి లక్ష్యమని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని. ఇది మంచి ప్రభుత్వం అని అన్నారు. సూపర్ సిక్స్.లో భాగంగా దీపావళి పండుగ రోజు ఉచిత గ్యాస్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా పాలన చేస్తూ ప్రజలకు మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని



వివరించారు అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి వందరోజుల పరిపాలన పై ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు పంపిణీ చేసే., స్టిక్కర్లను ఇంటికి అంటించారు. ఈ కార్యక్రమంలో.. తెలుగుదేశం నాయకులు ఆంద్రూ అనిల్, కొయ్యలమూడి చినబాబు, సుంకర దుర్గారావు, గన్నిమని హరికృష్ణ, మాజీ జడ్పిటిసి కె సుధారాణి, బాదంపూడి ఇందిరా, మెంటేమి అమరావతి, చింతాల దాసు, తదితర తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సామాజిక స్పృహ కలిగిన ఏకైక సంఘం

అక్షర విజేత,ప్యాపి:
ఉద్యమాలు,పోరాటాలలలో మాత్రమే కాదు సామాజిక స్పృహ లోను కూడా యుటిఎఫ్ అగ్రగామిగా ఉంటుందని యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు సుబ్బారెడ్డి,జిల్లా సహాధ్యక్షులు శాంతి ప్రియ,జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు అబ్దుల్ లతీఫ్,మండల శాఖ అధ్యక్షులు కృష్ణా నాయక్ పేర్కొన్నారు.ఇటీవల కాలంలో విజయవాడలో బుడమేరు ప్రవాహం వల్ల సంభవించిన వరదల కారణంగా తీవ్ర ఆస్తి నష్టం,ప్రాణ నష్టం జరిగిన నేపథ్యంలో సామాజిక బాధ్యత కలిగిన ఉపాధ్యాయ సంఘంగా యుటిఎఫ్ ముందు వరుసలో ఉంటుందని తెలిపారు.విజయవాడలో వచ్చిన వరద బీభత్సం వలన నష్టపోయిన ప్రజానీకానికి ఆర్థిక చేయూతనిచ్చే ఉద్దేశ్యంతో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో యుటిఎఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు మాత్రమే కాక గతంలో అనగా 2018 లో కేరళలో వరదలు సంభవించినప్పుడు కూడా విద్యార్థుల సహకారంతో 22,000/- రూపాయలు వసూలు చేసి ఆర్థిక సహాయం చేసినట్లు గుర్తు చేశారు అదే విధంగా కరోనా సమయంలో ఉపాధ్యాయుల విరాళాలతో దాదాపుగా ఒక లక్ష రూపాయల వరకు వసూలు చేసి నిరుపేదలకు,పారిశుధ్య కార్మికులకు నిత్యావసర సరుకుల అందచేయటం జరిగిందని తెలిపారు.ప్రజాశక్తి దినపత్రిక రిపోర్టర్ శ్రీరాములు గారి అకాల మృతి కారణంగా వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి మండలంలోని ఉపాధ్యాయులు స్పందించి 50,000 వరకు విరాళాలు అందజేశారని పేర్కొన్నారు.సామాజిక స్పృహతో ఎప్పటికప్పుడు సమాజానికి చేయూత అందిస్తూ ముందుకు వెళ్తున్న ఏకైక సంఘం యుటిఎఫ్ అని ఇప్పుడు కూడా విజయవాడ వరద బాధితులకు అన్ని పాఠశాలల్లో విద్యార్థులతో పాటు ప్రజలతో సైతం విరాళాలు సేకరించే కార్యక్రమం ప్రారంభించామని ఇందుకు అందరూ సహకరించాలని వారు కోరారు.కార్యక్రమంలో మండల సహాధ్యక్షులు రమేష్ నాయుడు,జిల్లా కౌన్సిలర్లు బొజ్జన్న,సర్వజ్ఞ మూర్తి,అంజనప్ప,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్,షేక్షావలి,నరసింహయ్య,నెల్లూరప్ప,ప్రసన్న లక్ష్మి,నాగ మద్దయ్య, సాలయ్య,లోకేశ్వరి,ఉమా దేవి,మారతమ్మ,పాల్,రామలింగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్డీఏ కూటమి వందరోజుల్లో మంచి పరిపాలన అందించారు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

అక్షర విజేత, దేవరపల్లి
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం పల్లట్ల గ్రామంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు కొయ్యలమూడి చినబాబు స్వగృహం వద్ద శనివారం ఎన్డీఏ కూటమి వందరోజుల పరిపాలనపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు. పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎన్డీఏ పాలన వంద రోజుల్లో సమర్థవంతమైన పరిపాలన చేపట్టారని అన్నారు. ప్రజలు అదృష్టం మీద పరిపాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో పేద ప్రజలకు అండగా ఉన్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెగ్గిన వెంటనే సామాజిక పెన్షన్లు వెయ్యి రూపాయలు పెంచి 4000 ఇస్తున్న ఘనత ఎన్డీఏ కూటమికి దక్కుతుందని అన్నారు. నిరుద్యోగుల్లో వెలుగును నింపడానికి భారీ డీఎస్సీ విడుదల తెలిసింది ఎన్ డి ఏ ప్రభుత్వము అని గుర్తు చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి ప్రజలకు ఉపశమనం కలిగించారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పరిపాలనకు నిదర్శనం మొన్న విజయవాడ వరదల సమయంలో ఆయన చేసిన సహాయ సహకారాలు మరువలేనివి అని అన్నారు. విజయవాడ వరద బాధితులకు గోపాలపురం నియోజకవర్గంలోని నాయకులు చేసిన ఆర్థిక సహాయం మరువలేనిదని తెలిపారు. సూపర్ సిక్స్ లు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని రేపు దీపావళి నుండి ఉచిత గ్యాస్ పథకం పంపిణీ చేయుచున్నట్లు ఎమ్మెల్యే మద్దిపాటీ వెంకటరాజు తెలియజేశారు. గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లిలో అగ్నిమాపక కేంద్రం నిర్మాణానికి స్థల సేకరణ జరిగిందని త్వరలోనే అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. తిరుమల తిరుమల లడ్డు ప్రసాదం కలుషితం చేసి. హిందువుల మనోభావాలను దెబ్బతీసిన మత ద్రోహులను, తీవ్రవాదులను కఠినంగా శిక్షించాలని గోపాలపురం నియోజకవర్గం తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏ. అనిల్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు కొయ్యలమూడి చినబాబు, ఇమ్మని సూర్యనారాయణ, గన్నిమన్ని హరికృష్ణ, సుంకర దుర్గారావు, ఉప్పులూరి రామారావు, కరటూరి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి కొయ్యలమూడి సుధారాణి, మాజీ వైస్ ఎంపీపీ బాదంపూడి ఇందిరా, మింటిమి అమరావతి, తాసిల్దార్ కే రాజ్యలక్ష్మి, ఎంపీడీవో పి ప్రభాకర్ రావు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది, దేవరపల్లి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు





అక్షర విజేత
STATE NEWS
ఆదివారం 22 సెప్టెంబర్ 2024


# అలరించిన స్వాగతోత్సవం







**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం మండలంలోని 74 ఉడేగోళం. గ్రామంలో స్థానిక కే.టీ.యస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వేదిక నుంచి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రఘురామ మూర్తి ప్రసంగిస్తూ కళాశాలలో ప్రథమ సంవత్సరపు విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు ఆహ్వానం పలుకుతున్నాయని కళాశాలలో ఉన్న సౌకర్యాలని సద్వినియోగం చేసుకొని విద్యార్థిని విద్యార్థులు రాణించాలని పిలుపునిచ్చారు. కళాశాలలో ఎన్ఎస్ఎస్ , ఎన్సిసి చాలా చక్కగా పనిచేస్తున్నాయని ఇందులో నూతనంగా చేరిన విద్యార్థులు చేరి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి వాటిని ఆధారం చేసుకోవాలని తెలియజేశారు.సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ మేము ఈ కళాశాలలో చేరి మా పర్సనాలిటీ డెవలప్మెంట్ చేసుకోవడం జరిగిందనీ, కళాశాలలో సౌకర్యాలు, అవకాశాలను సద్వినియోగం చేసుకొని రాణించాలన్నారు. కళాశాలలో పాఠ్యాంశాలే కాక జీవిత పాఠ్యాంశాలు కూడా నేర్పే అధ్యాపకులు ఉన్న కళాశాలిదనీ, దీనిని మీరు ఉపయోగించుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతము అలరించాయి. పాటలకు కేరింతల మధ్య నృత్యాలు చేస్తూ ఆనంద డోలికల్లో ఊగిసలాడుతూ, ఎంతో ఆనందంగా ఈ కార్యక్రమం జరుపుకున్నారు

## చెకు ముకి సైన్స్ సంబరాలు పోస్టర్లు విడుదల చేసిన జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కంచె లక్ష్మీనారాయణ

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలోని సమైక్యంధ్ర భవనంలో జనవిజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాలు. పోస్టర్లను జనవిజ్ఞాన వేదిక అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కంచె లక్ష్మీనారాయణ శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 34 సంవత్సరాలుగా విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు సహకారంతో జన విజ్ఞాన వేదిక చెకు ముఖి (సైన్స్ సంబరాలు) ను విజయవంతంగా నిర్వహిస్తూ ఉందన్నారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల అభిరుచి పెంచటానికి తోడ్పడే విధంగా సైన్స్ సంబరాలు విజయవంతం చేయాలని కోరారు. పాఠశాల స్థాయిలో సెప్టెంబర్ 25 న, మండల పట్టణ స్థాయిలో అక్టోబర్ 1 న, జిల్లాస్థాయిలో అక్టోబర్ 27 న, రాష్ట్ర స్థాయి నవంబర్. 9, 10 న ఈ పరీక్షలు ఉంటాయన్నారు. చెకుముకి సంబరాల్లో పాల్గొనడానికి 8, 9,10, తరగతుల విద్యార్థులందరూ అర్హులు అన్నారు. పాఠశాల స్థాయి సంబరాలు మేమందించే అందించే ప్రశ్నాపత్రంతో కూడిన, కీ, పేపర్ తో నిర్వహించి 8, 9,10, తరగతుల విద్యార్థులు ప్రతి తరగతిలోనూ మొదటి స్థానం పొందిన



ఒక్కొక్క విద్యార్థిని ఎంపిక చేసి ముగ్గురు. విద్యార్థులు జట్టును మీ పాఠశాల జట్టుగా పై స్థాయి సంబరాలకు పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ అయూఫ్, రాయదుర్గం జెవివి అధ్యక్షులు ఈరన్న, కార్యదర్శి సి జగదీష్. జె వి వి గౌరవాధ్యక్షులు అయూబ్ ఖాన్, గౌరసత్యనారాయణ, జెవివి నాయకులు దుర్గేష్, ఆవల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆరోగ్యానికి గురవుతున్నారు హెల్త్ సెక్రటరీలకు ఇతర పనులను అప్పగించవద్దండి కమిషనర్ కు విజ్ఞాపన పత్రం అందజేత జిల్లా ప్రధాన కార్యదర్శి కంచె లక్ష్మీనారాయణ .

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం పట్టణంలోని సచివాలయాల హెల్త్ సెక్రెటరీలకు ఆరోగ్య శాఖకు సంబంధం లేని ఇతర పనులు అప్పగించవద్దని మున్సిపల్ కమిషనర్ కు ఏపీ ఎన్జీవో కంచె లక్ష్మీనారాయణ కోరారు శుక్రవారం మహిళా కన్వీనర్ శాంత కుమారి తో పాటు వార్డు సచివాలయ ఆరోగ్య కార్యకర్తలు కలిసి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కు విజ్ఞాపన పత్రం అందజేశారు ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ సీజన్ వ్యాధులు అంటువ్యాధులు డెంగ్యూ వ్యాధులు వ్యాప్తి చెందుతున్న ఈ సీజన్లో ఆరోగ్య కార్యక్రమాలను వదిలేసి ఇతర పనులు హెల్త్ సెక్రటరీలకు అప్పగించడం వల్లే ప్రజలు ఆరోగ్యానికి గురవుతున్నారని, ఆయన తెలిపారు సంరక్షణ సేవలు కుంటుపడతాయని తెలిపారు ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని వార్డు సచివాలయ ఏఎన్ఎం లకు మ్యాపింగ్ నుండి మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరారు, గతంలో కూడా ఉత్తర్వులు వైద్య ఆరోగ్యశాఖ



సిబ్బందికి అన్వయించలేదని వివరించారు, ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ఇతర పనుల నుండి మినహాయింపు అని ఇవ్వాలని కమిషనర్ దివాకర్ రెడ్డిని ఆయన కోరారు

## ఎం.వి.జీ.ఆర్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ద్వారా స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

**అక్షర విజేత విజయనగరం ప్రతినిధి :**

స్వచ్ఛత పేరుతో 17 సెప్టెంబర్ నుండి 1 అక్టోబర్ 2024 వరకు ఎం.వి.జీ.ఆర్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ స్వచ్ఛతా హి సేవా (ఎస్.హెచ్.ఎస్ ) ప్రచారాన్ని నిర్వహిస్తుంది. శుక్రవారం ఎం.వి.జీ.ఆర్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ కళాశాల ఆవరణలో మరియు చుట్టుపక్కల గ్రామాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించింది. చింతలవలస గ్రామంలో స్వచ్ఛంద సేవకులందరూ ర్యాలీ నిర్వహించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించి వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలను గ్రామస్తులకు వివరించారు. ఈ ప్రచారాన్ని మరింత విజయవంతం చేసేందుకు ప్రతి వాలంటీర్ తమ తరపున కనీసం 3 కిలోల సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను సేకరిస్తానని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.వి.జి.ఆర్ డా. ఆర్ రమేష్, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్, యాంటీ ర్యాగింగ్ కమిటీ కన్వీనర్ డా. ఎం.అనిల్ ప్రకాష్, ఎన్.ఎస్.ఎస్ పిఒ ఎన్.షణ్ముఖ రావు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రజలు ఆరోగ్యానికి గురవుతున్నారు

### హెల్త్ సెక్రటరీలకు ఇతర పనులను అప్పగించవద్దండి

- కమిషనర్ కు విజ్ఞాపన పత్రం అందజేత
- జిల్లా ప్రధాన కార్యదర్శి కంచె లక్ష్మీనారాయణ




**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం పట్టణంలోని సచివాలయాల హెల్త్ సెక్రెటరీలకు ఆరోగ్య శాఖకు సంబంధం లేని ఇతర పనులు అప్పగించవద్దని మున్సిపల్ కమిషనర్ కు ఏపీ ఎన్జీవో కంచె లక్ష్మీనారాయణ కోరారు శుక్రవారం మహిళా కన్వీనర్ శాంత కుమారి తో పాటు వార్డు సచివాలయ ఆరోగ్య కార్యకర్తలు కలిసి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కు విజ్ఞాపన పత్రం అందజేశారు ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ సీజన్ వ్యాధులు అంటువ్యాధులు డెంగ్యూ వ్యాధులు వ్యాప్తి చెందుతున్న ఈ సీజన్లో ఆరోగ్య కార్యక్రమాలను వదిలేసి ఇతర పనులు హెల్త్ సెక్రటరీలకు అప్పగించడం వల్లే ప్రజలు ఆరోగ్యానికి గురవుతున్నారని, ఆయన తెలిపారు సంరక్షణ సేవలు కుంటుపడతాయని తెలిపారు ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని వార్డు సచివాలయ ఏఎన్ఎం లకు మ్యాపింగ్ నుండి మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరారు, గతంలో కూడా ఉత్తర్వులు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి అన్వయించలేదని వివరించారు, ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ఇతర పనుల నుండి మినహాయింపు అని ఇవ్వాలని కమిషనర్ దివాకర్ రెడ్డిని ఆయన కోరారు.

## గురజాడ జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చాలి: రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**ఘనం గురజాడ 162వ జయంతి: కవులు, కళాకారులకు సన్మానం**



**అక్షర విజేత విజయనగరం ప్రతినిధి :**

మహాకవి గురజాడ వెంకట అప్పారావు జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చి, ఆయన గొప్పదనాన్ని నేటి తరానికి తెలియజేయాలని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. ప్రతీ పాఠశాలలో గురజాడ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. నవయుగ వైతాళికులు గురజాడ 162వ జయంతోత్సవం కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ముందుగా కలెక్టరేట్‌లోని గురజాడ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కలెక్టరేట్ ఆడిటోరియం వద్ద ఏర్పాటు చేసిన గురజాడ ఫొటో ప్రదర్శనను తిలకించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ, గురజాడ రచనలు ఇప్పటికే పాఠ్యపుస్తకాల్లో ఉన్నాయని, ఆ మహనీయుని జీవిత చరిత్ర కూడా చేర్చడం ద్వారా విద్యార్థులకు స్ఫూర్తి కలుగుతుందని పేర్కొన్నారు. గొప్ప సామాజిక స్పృహతో రచనలు చేసిన గురజాడ పేరుతో స్ఫూర్తి అవార్డును ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాకు గురజాడ ఎంతో పేరు తెచ్చారని, ఆయన కవితను ప్రధాని మోడి సైతం ప్రస్తావించారని చెప్పారు. ఆయన రాసిన నాటకాలను పూర్తిగా ప్రదర్శించాల్సిన అవసరం ఉందని అన్నారు. గురజాడ రచనలను వెలుగులోకి తెచ్చి, అతని గొప్పదనాన్ని వివరించిన ప్రముఖ కవి వెలుగు రామినాయుడికి ఈ సందర్భంగా మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, గురజాడ రచనలు నిత్యనూతనమని, అందరికీ స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. గురజాడ స్ఫూర్తి మనందరికీ ఆదర్శం కావాలన్నారు. గురజాడ గౌరవాన్ని పెంచేలా మనందరం నడుచుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. గురజాడ కన్యాశుల్కాన్ని పూర్తిస్థాయిలో ప్రదర్శనకు ఏర్పాటు చేస్తామన్నారు. విజయనగరంఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతిరాజు మాట్లాడుతూ, మహాకవి గురజాడ చిరస్మరణీయులని పేర్కొన్నారు. ఆయన విజయనగరంలో నడయాడటం మనందరి పూర్వజన్మ సుకృతమని అన్నారు. ఆ కాలంలోనే తన కన్యాశుల్కం నాటకం ద్వారా సమాజంలో మార్పు తెచ్చేందుకు గురజాడ కృషి చేశారని అన్నారు. దేశమంటే మట్టికాదోయ్.. లాంటి గురజాడ కవితలు మనందరికీ శిరోధార్యమని పేర్కొన్నారు. ప్రముఖ కవులు జివిస్ చలం, చీకటి దివాకర్, గురజాడ కుటుంబీకులు ఇందిర, టిడిపి జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున, లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ మాట్లాడుతూ గురజాడ గొప్పదనాన్ని కొనియాడారు. గురజాడ కుటుంబ సభ్యులు గురజాడ వెంకటేశ్వరప్రసాద్, ఇందిర, లలిత, శ్రీకర్, ప్రముఖ కవులు, కళాకారులు, వెలుగు రామినాయుడు, జివిస్ చలం, చీకటి దివాకర్, ఎస్.కె.బాబు, ఈపు విజయకుమార్, ఇనుగంటి జానకి, బి.సూర్యలక్ష్మి, టి.అనిల్‌కుమార్ లను ఈ సందర్భంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా రమణకుమారి బృందం ప్రదర్శించిన స్వాగత నృత్యం, గురజాడ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పుత్తడిబొమ్మ పూర్ణమ్మ, దేశమును ప్రేమించుమన్నా, మహారాజా సంగీత నృత్య కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన దేశమంటే మట్టికాదోయ్ సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతమూ అలరించాయి. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, డిఐపిఆర్ఓ డి.రమేష్, డిటిఓ పివిస్వీ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ నల్లనయ్య, ఇతర అధికారులు, కవులు, కళాకారులు, సాహితీ ప్రియులు పాల్గొన్నారు. కార్యక్రమానికి డివిజనల్ పిఆర్ఓ ఎస్.జానకమ్మ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# వైసిపికి టా..టా.. .జనసేన మా బాట

**అక్షర విజేత విజయనగరం:**



జిల్లాలో వైయస్సార్‌సిఇపికి గట్టిదెబ్బతగులుతున్నాది. బుధవారం నెల్లిమర్ల మండలంలో మాజీ డిసిసిబి వైస్‌చ్కెర్మన్ చనుమోలు వేంకటరమణ తన అనునాయులతో ఎమ్మెల్యే లోకం మాధవి ద్వారా జనసేనలోకి మారారు. అలాగే కొందరు సర్పంచులు కూడా ఆ బాటనే పట్టారు. ఇక జనసేన జిల్లా కేంద్ర నాయకులు గురాన అయ్యలు సమక్షంలో సీనియర్ రాజకీయ నాయకులు పల్లా సింహాచలం జనసేనలో తన అనునాయులతో చేరారు. ఇదంతా ఒక ఎత్తు అయితే వైసిపిని ముందు భుజాన మోసి....టార్పాన్లు కట్టి, బ్కెకుర్యాలీలు నిర్వహించి, లక్షలాది రూపాయలు పార్టీ కోసం వెచ్చించిన అవనాపు సోదరులల్లో ఒకరు అవనాపు విజయ్ తెలుగుదేశం తీర్ధం బుచ్చుకోగా....ఆదివారం అవనాపు విక్రమ్..తన సతీమణి అవనాపు భావన (డిసిఎంఎస్ చ్కెర్మన్) పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలోకి మారనున్నారు. వైసిపికి రాజీనామా చేసీ నెలలు గడుస్తున్నా, పార్టీ నుంచి ఏమాత్రం స్పందన లేకపోవడంతో తమ నిర్ణయాన్ని ప్రకటించారు. పార్టీని జిల్లాలో నిలబెట్టడానికి జగన్‌కు అవనాపు సోదరులు చేసిన సేవ ఎవరూ చేయలేదనేది ఎవరూ మరవలేరు. అయితే మధ్యలో వైకాపాకు వచ్చిన బొత్స సత్యనారాయణ, కోలగట్ల వీరబ్రధ్రస్వామి, మజ్జి శ్రీనివాసరావు ఇత్యాదులు పార్టీ మొత్తాన్ని కబ్జా చేసి..తమ అనునాయులతో కార్యాలయం నింపుకుని అవనాపు సోదరులను ప్రక్కన పెట్టారు. మాజీ ముఖ్యమంత్రి పార్టీ అద్యక్షులు జగన్‌మోహనరెడ్డిని మేనేజ్ చేసి ఎమ్మెల్యేలు, మున్సిపల్ వైస్‌చ్కెర్మన్లు, మంత్రులు, పార్టీ అధ్యక్ష పదవులు ఇలా అన్ని తమ గుప్పెట్లో ఉంచుకున్నారు. ఒక్కొక్కరు ఘనాపాటిలే అన్నట్టు జిల్లాను శాసించారు. ఆ మధ్యలో తురుఫ్ ముక్కలా పార్టీకి విధేయుల్కెన వారిని చూసేవారు. నిజమైన పార్టీ విధేయులు,విశ్వాసపాత్రులు అనేక అవమానాలు పడ్డారు. అయినా సహించారు. అధిష్టానం నుంచి కూడా సరైన గుర్తింపు లభించలేదు. ఏ కార్యక్రమమైనా తమ సొంత సొమ్ము ఖర్చు చేసి...చేతులు కాల్చుకోవడం అవననాపు సోదరుల వంతు అయింది. పెత్తనం పట్టణంలో మాజీ ఎమ్మెల్యే స్వామిది కాగా, జిల్లాలో మజ్జి శ్రీనివాసరావు..రాష్ట్రంలో బొత్స తమ ప్రభవావాన్ని చాటుకున్నారు.దాంతో కోలగట్ల వర్గంగా పేరుగాంచిన కాళ్ళ గౌరీశంకర్ తిరుగుబాటు బావుటా ఎగరవేశారు. తదుపరి పిళ్ళా విజయకుమార్, అవనాపు విజయ్ వారి అనునాయులు ఒక్కసారిగా కోటగ్ల వేధింపులు తాళలేక తెలుగుదేశంలోకి వచ్చారు. ఇక అవనాపు ఇటు జిల్లాలోనూ..అటు రాష్ట్రంలోనూ కూడా తమ విధేయత పార్టీపై ఎంతచూపినా గుర్తింపు దక్కలేదు. పార్టీ రాజీనామా చేసి చాలా రోజుల్కెనా ఒక నిర్ణయానికి రావడానికి కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయంతో పాటు తాను..తన సతీమణి ఒక్కసారి వైసిపి నుంచి జనసేనలోకి వస్తున్నారు. పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనతో కలియనున్నారు. ఇక సాలూరు పురపాలక సంఘం నుంచి జర్జాపు ఈశ్వరరావు, ఇతను సీనియరన రాజకీయ నేత, సుదీర్ఘ రాజకీయ అనుభవం కలవారు. ఎస్టీ నియోజవర్గమైనా సాలూరులో మాత్రం తిరుగులేని నాయకులు...అంతేకాదు ఆరుగురు ముఖ్యమంత్రులతో సంబంధబాంధవ్యాలు కలిగి ఉండి, జిల్లాలో వివిధ పదవుల్లో పనిచేశారు. అయితే సాలూరుకు గిరిజన ఆపంత కలిసి ఉండ టంతో కేంద్రం మద్ధతు ఉంటేనే పనులు జరుగుతాయి. తనకు ప్రజాసేవ చేయాలన్న తలంపు ఉన్నా, అవకాశాలు కలిసిరాలేదు. గిరిజన విశ్వవిద్యాలయం, రైల్వేల్కెను, సాలూరుకు వెళ్ళే తోవలో ఉన్న మానాపురం వంతెన పునులు, బొబ్బిలి నుంచి సాలూరుకు బ్రిటీష్ వాళ్ళు వేసిన రైల్వే మార్గం మూడు దశాబ్ధాలుగా పూర్తి చేయమని వైనం తనను కలిచివేసింది. ఎన్నో సార్లు ప్రభుత్వానికి మొర పెట్టుకున్నా, పనులు కాలేదు. దాంతో ఎన్డీయే ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ ద్వారా ఆ పనులు పూర్తికాగలవని విశ్వసిస్తూ తాను, తనతో పాటు మున్సిపల్‌పరిధిలో ఉన్న కొందరు నాయకులతో, కౌన్సిలర్లతో జనసేనలోకి రావాలని నిర్ణయంతీసుకున్నారు. ఈ మేరకు గురువారం విజయనగరం అవనాపు స్వగృహంలో పాత్రికేయుల సమావేశంలో ఏర్పాటు చేసి తమ అభిప్రాయం వెల్లడిరచారు. ఈ సమావేశంలో రాష్ట్ర బిసి నాయకులు మాధవరావు, జర్జాపు సూరిబాబు, కాళ్ళ గౌరీశంకర్, తదితర నాయకులు కూడా ఉన్నారు. దీంతో వైసిపికి రానురానూ బలం తగ్గి జనసేన పుంజుకోవటంతో వైసిపి గింజుకుంటున్నాది. జనసేన పుంజుకుంటున్నాది.

# కుల గణన జరగందే రిజర్వేషన్ల అమలు సాధ్యం కాదు: బిఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ పూర్ణ చంద్రరావు

**అక్షర విజేత విజయనగరం ప్రతినిధి :**



బిసిలకు పెద్దపీఠ వేసొంతమని చెబుతున్నా అన్ని పార్టీలు బిసిలను నానాటికీ అణద్రొక్కుతున్నాయని..కేవలం రెడ్డి, కమ్మ కులాల మాత్రమే చట్టసభల్లో స్థానం కల్పిస్తున్నారని కుల గణన జరగందే రిర్వేషన్ల అమలు సాధ్యంకదని బహుజన సమాఆజ్ పార్టీ రాష్ట్ర కో%-%ఆర్డినేటర్ రిట్కెర్డ్ డిజిపిడాక్టర్.జెజపూర్ణచంద్రరావు స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం స్థానిక కొండపల్లి గ్రాండ్స్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా "కులాంధ్రప్రదేశ్ బుక్‌లెట్ ఆవిష్కరించారు. తదుపిరి మాట్లాడుతూ ఇంతవరకూ రర్ష్ణాంలో 16 పర్యాయాలు అసంబ్లీ ఎన్నికలు వచ్చాయని, 2వే 902 మంది ఎమ్మెల్యేలు అధికారంలోకి వచ్చారని, జనాభాలో 50 శాతం బిసిలు ఉన్నారని చెబుతూనే కేవలం 498 మందికి మాత్రమే ఎమ్మెల్యేలు పదవుల్లోకి వచ్చారని తెలిపారు. సుమారు వెయ్యి పదవులు బిసిలు కోల్పయారని అంతేకాకుండా 131 బిసి కకులాలు ఉంటే వాటిలో 111 కులాలకు మాత్రమే అసంబ్లీలో ప్రవేశం కల్గిందన్నారు. కేవలం కుటుంబపాలనతో మొదట్లో బ్రాహంమణులు, తదుపరి రెడ్డి, కమ్మ కులాలు మాత్రమే రాజ్యాధికారంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే 242 ఎస్సీ, ఎస్టీ కులాలు ఉంటే అందులో 111 కులాలు అసంబ్లీలో ప్రవేశానికి కూడా నోచుకోలేదని అన్నారు.జిల్లాలో కూడా ఇదే పరిస్థితి ఉందని 47 బంది కొప్పలవెలమ, 7 వెలమ, 26 మంది క్షత్రియ, 2 వైశ్యులు6 బ్రాహ్మణులు ఇలా రాజ్యాధికారంలోకి వచ్చారు. అందుకే ఇంతకాలం బిసిలకు జరిగిన నష్టానికి నామినేటెడ్ పోస్టులన్ని బిసిలకు కేటాయిచాలని డిమాండ్ చేశారు. బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బి.పరంజ్యోతి మాట్లాడుతూ 1931లో కులగణన జరిగిందని అప్పటినుంచి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కులగణన చేపట్టలేదని తెలిపారు. దానివల్ల సామాజిక న్యాయం జరగలేదని పేర్కొన్నారు. 50 శాతం బిసిలు ఉనా్రని చెబుతూనే 32 శాతం రిజర్వేషన్లు అమలు చేయటం లేదని..అందుకే బిఎస్పీ ఆధ్వర్యంలో అక్టోబర్ 9వ తేదీన మహాధర్నా చేయాలని సంకల్పించామని తెలిపారు. విజయవాడలో జరిగే ఈ ధర్నాకు అన్ని బిసి కులాలు, మైనార్టీలు హాజరై విజయవంతం చేయాలని ....ఆ ధర్నాలో బిసిల తడాఖా చూపెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి మరియు విజయనగరం ఇన్‌ఛార్జి సోము రాంబాబు, రాష్ట్ర కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే లకే.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న వైయస్ఆర్సీపీ సర్పంచ్ రుద్రేశ్ మలపనగుడి సర్పంచ్ రుద్రేశ్

**అక్షర విజేత డి హిరేహాల్**


శనివారం తెలుగుదేశం పార్టీ తీర్థాన్ని పుచ్చుకున్నారు అనంతరం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులకు పూలమాలలతో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి ఎంపిటిసి మొండి మల్లికార్జున మల్పన గుడి టిడిపి కార్యకర్తలు నాయకులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు అనంతరం సర్పంచ్ రుద్రేశ్ మాట్లాడుతూ మల్పనగుడి పంచాయతీ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు సహాయ సహకారాలతో మల్పన గుడి పంచాయతీ ప్రజల సహకారంతో పంచాయితీ అభివృద్ధి కొరకై గ్రామ తెలుగుదేశం నాయకులు కలుపుకొని తనవంతుగా గ్రామ అభివృద్ధి కొరకై కృషి చేస్తానని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మల్పనగుడి తెలుగుదేశం నాయకులు దుర్గన్న తిమ్మప్ప ఉమేష్ హనుమయ్య వెంకటేశులు గౌవిసిద్ద డ్రైవర్ తిమ్మప్ప కృష్ణమూర్తి బసవరాజు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్‌కి 25,000 చెక్కును అందజేసిన అయ్యలూరు శ్రీ సాయి వాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్

**అక్షరవిజేత.నంద్యాల :**

నంద్యాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పిలుపుమేరకు నంద్యాల అయ్యలూరు సాయి వాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ హుస్సేన్ మరియు టీచర్స్ విద్యార్థినీ విద్యార్థులు ఆధ్వర్యంలో 25,000 రూపాయల చెక్కును విజయవాడ వరద బాధితులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వరదలు రావడం చాలా బాధాకరమైన విషయమని చాలామంది ప్రజలు నిరుపేదలుగా మిగిలారని వారికోసం మా వంతు సహాయార్థం ఈ 25,000 అమౌంట్ ని సీఎం రిలీఫ్ ఫండ్ కి అందజేస్తున్నామని తెలియజేశారు అనంతరం ఎన్ఎండి ఫరూక్ వారిని అభినందించడం జరిగింది. అందరూ ఇలా ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు వరద బాధితులకు అందించాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నంద్యాల ప్రవేట్ స్కూల్స్ జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి వివిధ కళాశాలల కరస్పాండెంట్స్ బాల మద్దిలేటి ఇషాక్ వలివికాస్ వలి రఘు ఉత్తెజ్ ఖాజా హుస్సేన్ అశ్ఫాక్ అహ్మద్ నావభారత్ మొయిన్ అభ్యుదయ వలి రోహిత్ శేక్ష రాజేష్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



# అత్యాధునిక క్యాంటెక్ టెక్నాలజీని

### నంద్యాల రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేయండి

### కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్టవ్ కు ఎంపీ బైరెడ్డి శబరి వినతి

**అక్షరవిజేత.నంద్యాల :**

నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిఅత్యంత వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతం నుంచి రాష్ట్రంతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు సామాన్య రైలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని నంద్యాల రైల్వే స్టేషన్ లో సెంటర్ ఫర్ అడ్వాన్స్ డు మెయింటనెన్స్ టెక్నాలజీనీ అత్యాధునిక క్యాంటేక్ టెక్నాలజీ ఏర్పాటు చేయాలని ఢిల్లీలోని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్టవ్ కు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విభజన నేపథ్యంలో మౌళిక సదుపాయాల కల్పన రాష్ట్ర రాజధానికి ఉత్తరాంధ్రా కోస్తాంధ్రా దేశంలోని ఇతర ప్రాంతాలకు రాయలసీమ నుంచి సామాన్య రైలు ప్రయాణికులు వెళ్లేందుకు చాలా ఇబ్బందిగా మారిందన్నారు. కోస్తాంధ్రా రాయలసీమ ప్రాంతాల మధ్య కేంద్రంగా ఉన్న నంద్యాల రైల్వే జంక్షన్ గుంటూరు గుంతకల్లు తిరుపతి వంటి ప్రధాన కోచింగ్ డిపోలలో ట్రాఫిక్ భారాన్ని తగ్గించడంలో వ్యూహాత్మక ప్రాముఖ్యత నంద్యాల రైల్వే స్టేషన్ ఉందన్నారు. వివిధ రైలు సేవలను నంద్యాల వరకు పొడగించడం ద్వారా ఈ డిపో పై భారం చాలా వరకు తగ్గుతుందని వివరించారు. రాయలసీమ నుంచి అన్ని ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీ మెరుగుపడుతుందన్నారు. రైళ్ల ప్రాథమిక నిర్వాహన కోసం నంద్యాల రైల్వే జంక్షన్ లో లేదా సమీపంలోని 24 కోచ్ ల అత్యాధునిక క్యాంటెక్ టెక్నాలజీని ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్టవ్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. ప్రస్తుతం జరుగుతున్న గుంటూరు – గుంతకల్లు డబ్లింగ్ పనులకు అనుగుణంగా ఉంటుందని కూడా ఆమె వివరించారు. రైలు మౌలిక సదుపాయాలను గణనీయంగా పెంచుతుందని రాయలసీమ మొత్తం ప్రాంతానికి ప్రయోజనం చేకూరుతుందని, వెనుకబడ్డ మా ప్రాంతానికి ఈ ఆధునిక టెక్నాలజీ ఎంతో అవసరం అని కేంద్ర రైల్వే మంత్రికి నంద్యాల ఎంపీ శబరి వివరించారు.



# అందరికీ అందుబాటులో ఉంటా -ఎమ్మెల్యే చిర్రి

**అక్షర విజేత / బుట్టాయిగూడెం.**

బుట్టాయిగూడెం మండలం వీరన్నపాలెం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఏర్పడి వంద రోజులు అయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . సంక్షేమం మరియు అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన సాగుతుందని , మెగా డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించామని తెలిపారు . పెన్షన్ 3వేల నుండి 4వేల రూపాయలు ఒకేసారి పెంచిన ఘనత ఎన్డీఏ కూటమికి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు . ఉద్యోగులందరికీ ఒకటో తారీఖున జీతాలు అందిస్తున్నామని , అన్నా క్యాంటీన్ల ద్వారా ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందించి , పేదవారి ఆకలి తీరుస్తున్నమన్నారు . ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం వలన రైతుల ముఖాలలో ఆనందం వెల్లివిరిసింది అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు . వరదల సమయంలో ముంపు ప్రాంతాల వారిని తరలించి , ప్రాణ నష్టం వాటిల్లకుండా చూసుకున్నామని , వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేసామని వెల్లడించారు . పోలవరం నియోజకవర్గంలో వరద పీడిత 31 పంచాయితీలకు 31 లక్షలు మంజూరు చేసామని తెలిపారు .కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బొరగ%శీ% శ్రీనివాస్ మాట్లాడుతూ ఏ సమస్య ఉన్నా నాయకులకు తెలియజేయాలని , మీ సమస్యను పరిష్కరించడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉన్నారన్నారు . గ్రామ సభ ఏర్పాటు చేసిన వీరన్నపాలెం గ్రామానికి నాలుగు రోడ్లు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ తెల్ల వెంకాయమ్మ ,





జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి , జిల్లా కార్యదర్శి గట్టమనుకు రవికుమార్ , జనసేన మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు , అధికారులు మరియు ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

# తోకూరు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని మృతి..

## హెచ్ఎం వార్డెన్ నిర్లక్ష్యమే కారణం అంటూ తల్లిదండ్రులు.బంధువులు ఆందోళన. ఎస్.కోట ఆసుపత్రిలో మృతదేహం

**అక్షర విజేత అరకులోయ.**

అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థుల మరణాలకు అడ్డుకట్ట పడటం లేదు.ఎన్ని విషాద ఘటనలు జరిగిన అధికారుల తీరులో ఎటువంటి మార్పు కానరావడం లేదు. నూతన ప్రభుత్వంలో కూడా గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఎటువంటి ప్రక్షాళన జరిగిన దాఖలాలు కనిపించడం లేదు. దీనికి నిదర్శనమే అనంతగిరి మండలం టోకూరు గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను పేర్కొనవచ్చు.ఈ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న సూకురు అప్పలకొండ(12) శనివారం ఉదయం మృత్యువాత పడింది. తల్లిదండ్రులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మృత్యువాత పడిన విద్యార్థినిని శృంగవరపుకోట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించడంపై ఇక్కడ అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఎస్.కోట ఏరియా ఆసుపత్రి వైద్యాధికారి కూడా విద్యార్థిని చనిపోయిన స్థితిలోనే వచ్చిందని చెప్పుతుండడం ఇక్కడ గమనార్హం. చనిపోయిన విద్యార్థిని ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించి తమ నిర్లక్ష్యాన్ని కాపాడుకునే ప్రయత్నం తోకూరు ఆశ్రమ ఉన్నత పాఠశాల హెచ్ఎం వార్డెన్లు ప్రయత్నిస్తున్నారని విద్యార్థిని బంధువులు చెబుతున్నారు. ఒక్కరోజు జ్వరం తలనొప్పికి విద్యార్థిని మృతి చెందుతుందా అంటూ తల్లిదండ్రులు బంధువులు మున్నీరు అవుతున్నారు. విద్యార్థిని అప్పలకొండ గత కొద్ది రోజులు గానే అస్వస్థతతో బాధపడిన ఎటువంటి వైద్య పరీక్షలు నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని తల్లిదండ్రులు బంధువులు స్పష్టం చేస్తున్నారు. విద్యార్థిని ఆరోగ్య భాగోగులు చూసుకోవలసిన పాఠశాల యజమాన్యం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించి ఓ విద్యార్థిని ప్రాణాలను బలికొన్నదని తల్లిదండ్రులు బంధువులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.ఇక విద్యార్థిని మృతదేహం ఉన్న ఎస్.కోట ఏరియా ఆసుపత్రిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. టోకూరు గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యాఅభ్యసిస్తున్న విద్యార్థిని అప్పలకొండ ది అరకులోయ మండలం మాదల పంచాయతీ రక్తకండి గ్రామం కావడంతో అక్కడి నుండి గ్రామస్తులంత ఎస్.





కోట ఆసుపత్రికి తరలివచ్చి విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన చేపట్టారు. శనివారం సాయంత్రం నాలుగు గంటల వరకు కూడా బంధువులు తల్లిదండ్రులు పాఠశాల యజమాన్యం ఇతర విద్యాశాఖ అధికారుల మధ్య చర్చలు కొనసాగినప్పటికీ విద్యార్థినికి ఆమె కుటుంబానికి న్యాయం జరిగే సూచనలు కనిపించకపోవడంతో మృతదేహాన్ని టోకూ రు ఆశ్రమ పాఠశాలకు తరలించి అక్కడే ఆందోళన కార్యక్రమం చేపడతామని తల్లిదండ్రులు బంధువులు హెచ్చరి స్తున్నారు. కాగా గిరిజన విద్యార్థిని మృత్యువాత ఘటనపై ఇంతవరకు ఏ రాజకీయ పార్టీ కూడా స్పందించకపోవడం విచారకరమని ఆదివాసి గిరిజనులు అంటున్నారు. తోకూరు ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గిరిజన విద్యార్థిని మృతికి ప్రత్యక్ష కారకులైన వార్డెన్ హెచ్ ఎం లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, బంధువులు, గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# క్రేజీ గైస్ ఆధ్వర్యంలో వినాయకుని అనుపు మహోత్సవం

**అక్షర విజేత గోపాలపట్నం::**

గ్రేటర్ విశాఖ 89 వ వార్డు పరిధి కొత్తపాలెం అప్పలనరసయ్య కాలనీ లో క్రేజీ గైస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి మహోత్సవాలలో భాగంగా శనివారం స్వామి వారి అనుపు మహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది, ఈసందర్భంగా స్తానిక మహిళల కోలాటం కార్యక్రమం ఏర్పాటు చేసి స్వామి వారి ని పురవీధుల్లో ఊరేగించగా భక్తులు స్వామి వారి ప్రసాదాలను స్వీకరించారు, కార్యక్రమంలో రమణ,చైతు,చరణ్, కిరణ్, రాజేష్, దినేష్, వేణు, సుమంత్, మణి దీప్, బన్నీ,సాగర్, సుదీర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా అధ్యక్షుడిని కలిసిన పార్టీ ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి

**అక్షర విజేత డి హిరేహళ్**

అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా నియమితులైన అనంత వెంకటరామి రెడ్డి గారిని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి కలిసి శాలువా కప్పి సత్కరించారు.అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షు లు అనం తవెంకట రామిరెడ్డి తన కార్యాలయంలో మ ర్యాద పూర్వకంగా కలిసి సన్మాని ంచి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించాలని తెలిపారు.



## ప్రసిద్ధి చెందిన మురడి అంజన్నకు ప్రత్యేక పూజలు

**అక్షర విజేత డి హిరేహళ్**

అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా డి హి రేహల్ మండలంలోని మురడీ గ్రామంలో వెలిసిన ప్రసిద్ధి చెందిన ఆంజనేయుడికి శనివారం ప్రధాన అర్చక పురోహితులు రామాంజనేయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామి వారికి పంచామృతం కుం కుమా ర్చనలు చేపట్టి పుష్పాలతో ప్రత్యేకంగా స్వామివారిని అలంకరించి మంగళ నైవైద్యాలు అందించారు. స్వామివారిని ద ర్శించడానికి వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చారు. స్వామి వారి ఫోటోలు మురడి ఎంపిటిసి గంగాధర మరియు భక్తాదులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్య

### శిబిరాలను వినియోగించుకోవాలి ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య



**అక్షర విజేత షాబాద్.**

గ్రామీణ ప్రాంతాల ప్రజలు వైద్య శిబిరాలు సద్వినియం చేసుకోవాలి ఉచిత వ్యాధి శిబిరం చేసుకో వాలని మాజీ ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య అన్నారు. పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో మిద్దెంగుడలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. వైద్య శిబిరం నిర్వహించి269 వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మిగతా 42 మందికి ఆపరేషన్ నిమితం హాస్పిటలుకు రిఫర్ చేశారు.

## వరద బాధితులకు 50,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం

## బాల మేధావి హై స్కూల్ యాజమాన్యం



**అక్షర విజేత డి హిరేహల్**

అనంతపురం జిల్లా డి హిరేహళ్ మండలం కళ్యం గ్రామం బాల మేధావి హై స్కూల్ యాజమాన్యం వరద బాధితులకు విజయవాడ పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను ఆదుకోవాలని మానవ హృదయాలెన్నో సహాయం చేయడానికి ముందుకు వచ్చాయి అందులో భాగంగా మండలంలోని కల్యం గ్రామంలో ఉన్న బాల మేధావి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు మరియు యాజమాన్యం తమవంతు సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా.శుక్రవారం రాత్రి పాఠశాల కరస్పాండెంట్ ఎం. వన్నూర్ స్వామి కాలువ శ్రీనివాసులు నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి 50,000 రూపాయలు విరాళాన్ని చెక్కు రూపంలో అందించారు. ఈ సందర్భంగా బాల మేధావి స్కూల్ యాజమాన్యాన్ని విద్యార్థిని విద్యార్థులను అభినందించి ధన్యవాదాలు తెలిపారు

# క్రైస్తవులు గొర్రెలంటూ తిట్టడం సరైన కాదు

# పాస్టర్లు మాట్లాడుతూ



**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం పట్టణంలోని ఆర్ ఎం బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశంలో పాస్టర్లు మాట్లాడుతూ. హిందూ ముస్లిం క్రిస్టియన్లు మరింతగా స్వేచ్ఛగా జీవిస్తున్నారు. ఇలాంటి తరుణంలో మొన్నటి రోజున జరిగిన రాయదుర్గం హిందూ మహాగణపతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాధా మనోహర్ దాస్ క్రైస్తవులు గొర్రెలంటూ క్రైస్తవులు హిందువుల తల్లికి పుట్టారని క్రిస్టియన్ల మతాలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, రాయదుర్గం పాస్టర్స్ అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో భిన్న మతాలు భిన్న సాంప్రదాయాలు భిన్న భాషలు ఎన్నో ఉన్నాయి. అని రాజ్యాంగం కల్పించిన హక్కులలో భాగంగా ఎవరికి నచ్చినట్టు వారు స్వేచ్ఛగా జీవించడానికి హక్కులు ఇలాంటి తరుణంలో మణిపూర్ ఘటనలను మొదలుకొని ఎక్కడ చూసినా క్రైస్తవుల పైన దాడులు చేస్తున్నారు అంటూ మత విద్వేషాలను రెచ్చగొట్టడం వీటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం క్రైస్తవులకు రక్షణ కల్పించాలని.క్రైస్తవులకు ప్రత్యేక చట్టాలను తీసుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేశారు.హిందువులు అయినట్టు వంటి ఎస్సీ ఎస్టీలు క్రిస్టియన్ మతాన్ని సేకరిస్తున్నారని రాధా మనోహర్ దాస్ మాట్లాడారు, అని ఎస్సీ ఎస్టీలు ఎందుకు క్రిస్టియన్ మతాన్ని కించపరిచే పరుస్తున్నారు భారతదేశానికి స్వాతంత్రం రాకముందు నుంచి ఇప్పటివరకు ఎక్కడ చూసినా కొన్నిచోట్ల రకరకాలుగా ఎస్సీ ఎస్టీలు ఆవేదనకు గురై ఎస్సీ ఎస్టీలుగా చెప్పుకోలేనటువంటి పరిస్థితులలో క్రిస్టియన్ మతాన్ని వారికి వారుగా సేకరిస్తుందన్నారు ఎవర్ని ఎవరు కూడా బలవంతపు ప్రేరణ అనేది కూడా లేదు.ఇది అందరూ కూడ గమనించాలని మేము హిందూ మతాలకు హిందూ దేవుళ్లకు హిందూ సాంప్రదాయాలకు మేం వ్యతిరేకులం కాదు అనవసరంగా మా మీద లేనిపోని మాటలను రాదా మనోహర్ దాస్ హిందూ మహా గణపతిలో తిట్టించడం అనేది సరైన పద్ధతి కాదు అని తెలియజేశారు రాధా మనోహర్ దాసు మీరు సక్రమంగా కార్యక్రమాలు నిర్వహిస్తే మీమెందుకు ఇలా ప్రెస్మీట్లో పెట్టాల్సి వస్తుందని తెలిపారు, రాయదుర్గం పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ అసోసియేషన్ ద్రుష్టి కి తీసుకువెళ్లి రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమములో రాయదుర్గం తాలూకా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరిక్రిష్ణ,ఉపాధ్యక్షులు వరప్రసాద్,సెక్రటరీ బ్రదర్ పి సతీష్ దానియేలు, కిరణ్ కుమార్, ఆనంద్, మోషే,రమేష్, ఆనంద్, మరియు తదితరులు పాల్గోన్నారు.

# సబ్ ఇన్స్పెక్టర్ ని కలిసిన టిడిపి నాయకులు

**రామసముద్రం సెప్టెంబర్ 21 అక్షర విజేత.**

రామసముద్రం మండల నూతనంగా ఎస్సై బాధ్యతలు స్వీకరించిన ఎస్సై వెంకటసుబ్బయ్య ను పెద్దిరెడ్డి , చలపతినాయుడు షాలువతో స్వాగతం పలికారు.అనంతరం టిడిపి నాయకులు పెద్దిరెడ్డి,చలపతి నాయుడు,కృష్ణప్ప, బాలాజీ, కమ్మవారిపల్లె సుబ్రహ్మణ్యంనాయుడు మాట్లాడుతూ మండలకేంద్రం లోని అంబెద్కర్ కూడలిలో కొంతమంది వాహనాలు నిలపడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడి ఇతర ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బస్సులు ఆటోలు ఎక్కువసేపు అంబెద్కర్ కూడలిలో నిలపకుండా చర్యలు తీసుకోవాలన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారాలు చేపట్టాలని ఎస్సై ను కోరారు.వెంటనే తగు చర్యలు తీసుకుంటానని ఎస్సై వారికి తెలిపారు.



# గవితిమ్మరాయుడికి ప్రత్యేక పూజలు

**రామసముద్రం.సెప్టెంబర్ 21ద అక్షర విజేత.**

మండలంలోని దిన్నిపల్లె సమీపంలోని కొండపై గెవిలో వెలిసిన గెవితిమ్మరాయ స్వామి ఆలయం లో ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బట్టర్ స్వామివారికి ఆలయం శుద్ధి ఉదయం పలు రకాల పుష్పములతో అలంకరణ చేసి అర్చనలు అభిషేకలు నిర్వహించి భక్తులకు దర్శన బాగ్యం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.భక్తులు గోవిందా గోవిందా అంటూ నామస్మరణలతో మారు మ్రోగిన గెవితిమ్మరాయస్వామి ఆలయం.స్వామిని దర్శించు కున్న ఆలయ కమిటీ చైర్మన్ రఘుపతిరెడ్డి, అగిస్తప్ప,వీరికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలాగే చెంబకూరు రోడ్డులోని శనేశ్వర స్వామి ఆలయం లో స్వామి వారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శన బాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## కల్తీ నెయ్యి ఉపయోగించడం హిందూ ధర్మాన్ని అవమానించడమే :

# బిజెపి నాయకులు కృష్ణమూర్తి

**రామసముద్రం. సెప్టెంబర్ 21 అక్షర విజేత.**

తిరుమల లడ్డు తయారీలో కల్తీ నెయ్యి ఉపయోగించడం హిందూ ధర్మాన్ని అవమానించడమే కాక చట్టరీత్యా నేరం అందుకు నిరసనగా శనివారం మధ్యాహ్నం 3 గంటలకు చెంబకూరులో హిందూ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల నెయ్యిలో కల్తీ చేసిన వ్యక్తులును వెంటనే అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజం ఆనంద్ కుమార్ నాయుడు, బిజెపి కృష్ణమూర్తి,శ్రీ నివాస మోదీ, రామూర్తి, రంగాని వెంకటేష్, శీన, రమేష్, గుర్రప్ప, గంగాధర్, టైలర్ మని, వెంకటరమణ, లక్ష్మన్న,మేస్త్రి కిట్టన్న తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు!

### - రైతు శిక్షణా కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు జి.యం. వేదామని సూచించారు.

**అక్షర విజేత పెద్దకడబూరు:**

పెద్దకడుబూరు మండలం కంబదహాళ్ గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో పెద్దకడుబురు మండల వ్యవసాయ అధికారి యం. వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఖరీఫ్ పంటలలో ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కే. రాఘవేంద్ర చౌదరి గారు కర్నూల్ రైతు శిక్షణా కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు వేదమని పాల్గొని గ్రామ రైతులకు మిరప, పత్తి, వేరుశెనగ పంటల్లో ప్రస్తుతం చేపట్టవలసిన ఉత్తమ యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మిరపలో తామర పురుగు వలన ఆకుల పైకి ముడుచుకొని పోయి పైరు ఎదుగుదల లోపించి దిగుబడిపై ప్రభావం చూపుతుంది. తామర పురుగు నివారణకు 10 నీలం రంగు జిగురట్టలను పెట్టుకోవాలి. పిప్రో నిల్ 2 మిల్లీలీటర్లు 1 లీటర్ కి లేదా పీప్రో నిల్ ం ఇమిడా క్లోరోపిడ్ఏ0.2 గ్రామ్ 1 లీటర్ కి లేదా స్పైనోటొరంప 0. 9 మిల్లీలీటర్లు 1 లీటర్ కి కలిపి మార్చి మార్చి పిచికారి చేయాలి. వాటితోపాటు వేప నూనె 10000 పిపిఎం 2 మిల్లీలీటర్లు ఒక లీటర్ కి కలుపుకొని పిచికారి చేసుకోవడం వలన పురుగు గుడ్డు దశను నివారించవచ్చును అని సూచించారు. నులిపురుగు నివారణకు నింబిసీడిన్ 2 మిల్లీలీటర్లు 1 లీటర్ కు లేదా ఫూయోపైరం 1.5 మిల్లీలీటర్లు 1 లీటర్ కి కలుపుకొని వార్లు తడిచే విధంగా పిచికారి చేయాలని సూచించారు.ప్రత్తి పంటలో తెల్ల దోమ పచ్చ దోమ నివారణకు ఫ్లూనికామైడ్ 0.3 గ్రామ్ 1 లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. అలాగే ఎకరాకు 30 కిలోల యూరియా 20 కిలోల పొటాష్ వరుసల మధ్యలో చల్లుకోవటం వలన మొక్క ఎదుగుదలకు కాయ పగలడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.రోగ నిర్ధారణ సందర్శనలో భాగంగా మిరపలో ఎండు తెగులు గమనించి కాపురాక్సీ క్లోరైడ్ 3 గ్రామ లీటర్ నీటికి లేదా ట్రైకోడెర్మా 5 గ్రామ్ లీటర్ నీటికి కలుపుకొని మొదలు తడిచే విధంగా పిచికారి చేసుకోవలెను అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకుడు రఘువీర్,గ్రామ సర్పంచ్ దస్తగిరి,గ్రామరైతులు పాల్గొన్నారు.









# అత్త చిత్త కార్తి కావడంతో అల్లకల్లోలం చేస్తున్న శునకాల

**రామసముద్రం సెప్టెంబర్ 21 అక్షర విజేత.**

రామసముద్రం మండలం పెద్దకూరపల్లి పంచాయతీ తిరుమలరెడ్డి పల్లి గ్రామంలో శునకాల బెడద రోజురోజుకి ఎక్కువ అయిపోతుంది. ఎన్నిసార్లు పత్రికల్లో వార్తలు వచ్చినా కూడా అధికారులు నిమ్మకనీరెక్కినట్టు చూస్తున్నారు.అత్త చిత్త కార్తి కావడంతో అల్లకల్లోలం చేస్తున్న శునకాల ప్రజల పైన దాడులు చేస్తూ బౌ బౌ బౌనీ మరుగుతూ ప్రజలను భయంతో గురిచేస్తున్నాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని వీటి భారీ నుంచి ప్రజలను కాపాడాలని తెలిపారు.



# పాఠశాలలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

**రామసముద్రం సెప్టెంబర్ 21అక్షర విజేత.**
మండలంలోని పెద్దకురపల్లె గ్రామ పంచాయతీ లోని గ్రామ సచివాలయం నందు పారిశుద్ధ కార్మికులకు గ్రామ సర్పంచ్ రెడ్డప్ప నాయుడు,మట్లవారిపల్లి హై స్కూల్ చైర్మన్ కృష్ణప్ప పారిశుద్ధ కార్మికులకు దుస్తుల పంపిణీ చేశారు.తిరుమల రెడ్డిపల్లె గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డెప్ప నాయుడు,సెక్రటరీ బానుమూర్తి జడ్పీ హైస్కూల్ చైర్మన్ కృష్ణప్ప పాఠశాల హెచ్ ఎం మోహన్ నాయక్ అధ్యక్షత నిర్వహించారు.విద్యార్థులకు స్వచ్ఛత హి సేవా యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ మనం పరిశుభ్రంగా ఉంటూ మన పరిసరాలను కూడ పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నా రెడ్డెప్పనాయుడు, బానుమూర్తి, కృష్ణప్ప, మోహన్



నాయక్, హరి ప్రసాద్ నాయుడు అమర కార్మికులు అలాగే కార్మికులకు ప్రభుత్వం తరుపున బట్టలు పంపిణీ చేశారు.

# మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి!

**అక్షర విజేత కర్నూల్ జిల్లా కౌతాళం:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం మండలం సులేకేరి గ్రామంలో మంత్రాలయం టి.డి.పి ఇన్చార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి,మండల నాయకులు చూడి ఉలిగయ్య,బిజెపి ఇంచార్జ్ ఎన్. విష్ణు వర్ధన్ రెడ్డి ,జనసేన ఇంచార్జ్ లక్ష్మన్న మండల ఎం.పి.డి.వో సుబ్బరాజు,చూడి సతీష్ నాయుడు , వెంకటపతి రాజు ,అడివప్ప గౌడ్, టిప్పు సుల్తాన్ మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఇంటి గడప తొక్కుతూ కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో అమలు చేసిన 100 హామీలను ప్రజలకు తెలియచేశారు. అనంతరం మంత్రాలయం టి.డి.పి ఇంచార్జ్ మాట్లాడుతూ కౌతాళం మండలం నుండి వరదబాధితలకు 11లక్షలు అంధిచిన మండలం మరియు గ్రామ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు అభినందనలు తెలియచేస్తున్న అంటూ,వంద రోజుల్లో మన కూటమి ప్రభుత్వం సాధించిన ప్రముఖ విజయాలుఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 3000 ఉన్న పెన్షన్ ని ఒకేసారి వేయి రూపాయలు పెంచి 4000 చేసిన ఘనత ఒక్క నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది.నిరుద్యోగ యువతకు 16437 ఉపాధ్యాయ నియమాకాలకు మొదటి సంతకం మెగా డీఎస్సీ పైన పెట్టిన ఘనుడు సీఎం చంద్రబాబు 2019 మూతపడిన అన్న క్యాంటీన్లను మొదటి విడతగా 100 రెండో విడతగా 75 మొత్తం 175 అన్న క్యాంటీన్ లను ఏర్పాటు చేసిన ఘనత కూటమి ప్రభుత్వందే ల్యాండ్ టైటిల్ యాక్ట్ అనే అతి భయంకరమైన జీవోను రద్దు చేసి మన పొలాలు కాపాడిన దేవుడు చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు వడ్డీ లేని రుణాలను ఐదు లక్షల నుండి పది లక్షల వరకు పెంచారు అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది మరియు సిద్ధప్ప జనసేన మండల నాయకులు రామాంజులు,సౌద్రి బసవ, మహాదేవ నాయుడు, ఏరిగేరి రామలింగ, లక్కే గోవిందు, స్టేషన్ బసవరాజు,గిడ్డయ్య, మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు మీడియా మిత్రులు పాల్గొన్నారు.











# లయన్స్ క్లబ్ దూబచర్ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ శాంతి దినోత్సవం

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం దూభ చర్ల స్థానిక శ్రీ సంఘమిత్ర విద్యాలయ నందు ఘనంగా నిర్వహించారు.క్లబ్ అధ్యక్షులు కెల్లా వాసు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులతో శాంతి ప్రతిజ్ఞ చేయించారు. అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా క్లబ్ అధ్యక్షులు కెల్లా వాసు తమ సందేశాన్ని అందించారు. శాంతి అంటే సంఘర్షణ నుంచి పారిపోవడం కాదని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. శాంతి అంటే కేవలం సంఘర్షణ, యుద్ధం లేకుండా ఉండటం కాదని.. అందరి శ్రేయస్సును కోరుకోవడం అన్నారు. అలాంటప్పుడే శాంతి సాధ్యమవతుందన్నారు . ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు, పార్డ్ ఇండియా ప్రాజెక్ట్ డైరెక్టర్ వీరభద్రరావు, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## పైడితల్లి అమ్మవారి కోవెలలో దసరా మహోత్సవాలు

**అక్షర విజేత విజయనగరం ప్రతినిధి :**
పట్టణంలో ని రైల్వే స్టేషన్ దరి శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయంలో అక్టోబర్ 3నుండి కొలువైన శ్రీ దుర్గాలమ్మవారికి 12వతేది వరకు దసరామహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఇఓ డివివి ప్రసాదరావు తెలిపారు.శనివారం దేవస్థానం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఉత్సవ కరపత్రాలను వేదపండితులు వి . నరసింహమూర్తి శర్మ,ఆలయ ప్రధాన పూజారి బంటుపల్లి వెంకటరావు, సిబ్బంది తో కలసి ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఇఓ ప్రసాదరావు మాట్లాడుతూ ఆలయంలో కొలువైన శ్రీ దుర్గాలమ్మవారికి అమ్మవారికి ప్రతిరోజూ ఒకొక్క అవతారంలో అలంకరణలు జరుగుతాయని తెలిపారు. ఉదయం శ్రీ చక్రార్చనలు, కుంకుమార్చన లు నిర్వహిస్తారనిభక్తులువారి గోత్రనామాలు నమోదు చేసుకోవాలని కోరారు. పాల్గొన్న భక్తులకు అమ్మవారి శేష వస్త్రం (కండువా, జాకెట్ ముక్క) అందజేస్తామని తెలిపారు.విజయదశమి సందర్భంగా అక్టోబర్ 12న సాయంత్రం ఆరు గంటల కు శమీ పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భక్తులు ఈకార్యక్రమాలలోపాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.
ఈసమావేశంలో దేవస్థానం సీనియర్ సూపరింటెండెంట్ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



## విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సాయం అందించిన పంగిడి జనసైనికులు 30000 ఆర్థిక సాయం

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు మండలం పంగిడి గ్రామానికి చెందిన జనసేన నేత కొప్పాక విజయ్ కుమార్ విజయవాడ.వరద బాధితుల సహాయం నిమిత్తం. జనసేన పార్టీ ఆధ్వర్యంలో. 30 వేల రూపాయలు విరాళాన్ని శనివారం. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కి ఐ.పంగిడి జనసేన పార్టీ గ్రామ కమిటీ తరుపున సీనియర్ నాయకులు కొప్పాక విజయకుమార్ అందజేశారు., ఈ కార్యక్రమం లో ఐ పంగిడి జనసేన గ్రామ అధ్యక్షులు వాసిరెడ్డి వెంకటేష్ సెక్రటరీ పూటి జగదీశ్ తదితర జనసైనికులు. పాల్గొన్నారు.



## కమిషనర్ కు వినతి పత్రం అందజేత తాలూకా సమితి ఏఐఎస్ఎఫ్ నాయకులు తాలూకా కోశాధికారి దినాకర్ మాట్లాడుతూ

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో వినతి పత్రం అందజేత. సమితి ఏఐఎస్ఎఫ్ నాయకులు. కోశాధికారి దినాకర్ తాలూకా ఉపాధ్యక్షులు మదు మాట్లాడుతూరాయదుర్గం పట్టణంలోని ఉన్నటువంటి ప్రభుత్వ స్కూల్స్ మరియు బీసీ ఎస్సీ ఎస్టీ హాస్టల్లో చుట్టూ పరిసర ప్రాంతాలలో శానిటేషన్ నిర్వహించి దోమల బెడదను అరికట్టాలని కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. పాఠశాలల్లో విష జ్వరాలు వచ్చి విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురవుతున్నారని తెలిపారు కనేకల్ మండలంలోని ఎర్రగుంట గ్రామంలో మొన్నటి రోజున విద్యార్థి డెంగ్యూ జ్వరంతో మృతి చెందిందని బొమ్మ హాల్ మండలంలో. కూడా విద్యార్థి మృతి చెందిందని గుర్తు చేశారు పట్టణంలో దోమల బెడదల వల్ల విద్యార్థిని విద్యార్థులకు విష జ్వరాలతో తల్లిదండ్రులు హాస్పిటల్ లో చుట్టూ తిరుగుతున్నారన్నారు పరిస్థితులు రాయదుర్గంలో పట్టణంలోనూ విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా ఉన్నటువంటి ప్రతి పాఠశాలలో బాలికల హాస్టల్స్ లో శానిటేషన్ నిర్వహించాలని తెలిపారు దోమలు బెడదను అరికట్టాలని మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి. అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ గా వినతిపత్రం అందజేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు తరుణ్ నాయక్ వంశీ అభి భాను తదితరులు పాల్గోన్నారు

